https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 మంగళవారం సెప్టెంబర్ 12-2023 https://vijayamdaily.com



## ఖమ్మంను మిలీనియం సిటీగా మారుస్తా

- ఖమ్మంకు ఫ్లైఓవర్ తీసుకరావడం ఖాయం
- నేను ఇక్కడే..నా ఇల్లు ఇక్కడే
- 24గంటలకు జనం మధ్యనే ఉన్నా
- ప్రజా సమస్యలను నా సమస్యలుగా భావించి పరిష్కరించా
- పేదవారి కష్టం..నా కష్టంగా ఫీల్ అవుతున్నా
- అండగా ఉంటే మరింత అభివద్ధి చేస్తానని స్పష్టం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ

# క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ 'ఖమ్మం'




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

క్లీన్ పాలిటిక్స్, నీట్ పాలిటిక్స్ కు ఖమ్మం పెట్టింది పేరు అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం నగరం 41వ డివిజన్ జమ్మిబండ నందు జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.. ఎన్నికలు కొంత దూరంలో ఉన్నప్పటికీ ఇలా చిన్న చిన్న మీటింగ్ లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మీగతా 2లో..







## ఖమ్మంలో పదికి పది సాధిస్తాం..!

మీగతా 2లో..

- అందరం కలిసి పనిచేస్తాం
- రాహుల్‌ను ప్రధాని చేస్తాం..
- తెలంగాణలో ప్రభుత్వాన్ని ఫామ్ చేస్తాం
- మధిర నియోజకవర్గంలో పార్టీలో చేరికల సందర్భంగా స్పష్టం చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- అధికారం కోసం సైనికుల్లా మారిపోవాలి
- పిలుపునిచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

(మధిర, ముదిగొండ-విజయం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలను కచ్చితంగా గెలిచితీరుతామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు ఉన్న సందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పార్టీలో చేరిన వారికి కండువ కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక స్వాగతమని అన్నారు. ప్రతి ఒక్కరికీ పేరు పేరున కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా స్వాగతం చెపుతున్నామని తెలిపారు.

## వరద బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- వరద బాధితులకు రూ.1.50 కోట్ల చెక్కులు పంపిణీ



ఖమ్మం, సెప్టెంబర్ 11(విజయం న్యూస్): మున్నేరు వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక నయాబజార్ ప్రభుత్వ పాఠశాల అవరణంలో ఏర్పాటు చేసిన సభలో బాధితులకు రూ.1.50 కోట్ల విలువైన చెక్కులను అర్హులైన 1,718 మంది కుటుంబాలకు రెండవ రోజు మంత్రి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు ముంపు బాధితులకు నిత్యావసరాలు, గృహోపకరణాలు అందించినట్లు తెలిపారు.

మీగతా 3లో..

# క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ 'ఖమ్మం'

(మొదటిపేజీ తరువాయి..)

75ఏళ్లలో కాంగ్రెస్, టీడీపీ పాలనలో ఖమ్మం కు మంత్రి పదవి రాలేదు,ఇప్పుడు వచ్చింది దాన్ని నిలుపుకోవాలిన బాధ్యత మీ పై ఉందని, ప్రజల సౌకర్యార్థం క్యాంప్ ఆఫీస్ లో ఉంటున్న వారితో మమేకమై వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. నా చిన్నతనం నుంచి ఇక్కడే ఉన్నాను.... మేము ఎక్కడ ఉన్నా ఖమ్మం గురుంచే ఆలోచన చేస్తామని అన్నారు. ఖమ్మం ప్రజలను మా నాన్న నాకు వారసత్వంగా ఇచ్చారు,

రాజకీయాలకు కుటుంబ సభ్యులను దూరంగా ఉంచారని, నెక్స్ట్ గెలిపిస్తే ఖమ్మం ను మిలీనియం సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామినిచ్చారని తెలిపారు. అవును ఖమ్మం కు ఫ్లైఓవర్ ఎందుకు రాకూడదు, ఖచ్చితంగా వస్తుందని, తీసుకొచ్చే బాధ్యత మాపై ఉంటుందన్నారు. అంతిమ సంస్కారాలను సంస్కారవంతంగా చేసే విధంగా వైకుంఠ దామాలను తీర్చిదిద్దామని అన్నారు. జరిగిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని కోరుతున్నామని తెలిపారు. మంచి పాలన కావాలని ప్రజలు ఎప్పుడూ కోరుకుంటారు. అందుకు అనుగుణంగా గడచిన పదేళ్లు అదే విధంగా కొనసాగించామని తెలిపారు. గత పాలకులకు ఖమ్మం అంటే చిన్న చూపే. ఎప్పుడూ ప్రామాణికం గా తీసుకోలేదన్నారు. గడచిన 70 ఏళ్ల చరిత్రలో ఏ పార్టీ, ఎప్పుడు ఖమ్మం నియోజకవర్గానికి మంత్రి పదవి



ఇవ్వాళాని మంత్రి వర్గంలో ఉండటం వల్లే నేడు ఖమ్మం కు వేల కోట్ల నిధులు.. ఇటీవలే జరిగిన క్యాబినెట్ లో మున్నేరు వరద కు శాశ్వత పరిష్కారం దిశగా రూ.690 కోట్లు మంజూరు చేసుకోగలిగామన్నారు. చిన్న తనం నుండి ఇక్కడ సైకిల్ పై తిరుగుతూ బాల్యం ను గడిపిన గనుక ఇక్కడ కష్టాలు, ఇబ్బందులు, సమస్యలు నాకు స్వయంగా తెలుసన్నారు. వాటిని నిర్మూలించాలని చాలా ఉండేదని, కానీ అర్థం కాలేదన్నారు. దేవుడు దయ వల్ల, ఖమ్మం ప్రజల దీవెనలతో ఎమ్మెల్యే.. మంత్రిని కలిగిన. అదే మంత్ర దండంతో నేడు ఖమ్మంను పట్టి పీడిస్తున్న రుగ్మతలను పారదొలాలనని అన్నారు. మా నాన్న ఇక్కడ ఎమ్మెల్యే గా ఉన్న నాటి నుండి మా కుటుంబం ఇక్కడే ఉన్నాం.. పక్క చూపులు ఎప్పుడూ చూడలే.. గెలిచినా ఓడినా ఇక్కడే ఉన్నామని తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిచిన తొలి రోజే దృఢంగా నిర్ణయించుకున్న. ముందుగా ఖమ్మం ప్రజలకు కావాల్సిన కనీస సౌకర్యాలు అందించాలి. వసతులు మెరుగు పరచాలని. తర్వాత అభివృద్ధి. ఇలా అన్ని ప్రణాళిక ప్రకారం ఒక్కొక్కటి సరి చేసుకుంటూ వచ్చామని తెలిపారు. నేడు ఖమ్మం ఎలా ఉంది.. పార్టీలకు, అతీతంగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసినమని అన్నారు. అంత మీ ముందే ఉంది. చూసి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రావూరి అనిల్ సమత అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, బీజీ క్లైమెంట్, నున్నా అప్పారావు, గరికపాటి వెంకటేశ్వరరావు(జీవీఆర్)వల్లభనేని రామారావు, నెల్లూరి చంద్రయ్య, యల్లంపల్లి నారాయణ, రామానుజస్వామి, కెఎల్ నరసింహ రావు, కృష్ణమూర్తి, ఎస్.కె. మార్కుల్ ఖాసీం, సర్వర్, సుధాకర్ , పడిగెల చిన్ని, యడ్లపల్లి నవీన్ తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో పదికి పది సాధిస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు అన్ని మీకు విదితమే.. ఇది ఒక్క జిల్లాకే కాదు రాష్ట్రం మొత్తం ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు రాజకీయ పునరేకీకరణ జరుగుతోందని తెలిపారు. పదేళ్ల తెరాస పాలన తో విసిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అన్ని అధికారంలోకి రాగానే కచ్చితంగా అమలు చేస్తామని హామినిచ్చారు. మంగళవారం సీడబ్ల్యూసీలో ప్రకటన చేస్తున్నాం. తెరాస నాయకులు ఖమ్మం జిల్లాలో 10అసేంబ్లీ స్థానాలు గెలుస్తామని అంటుంటే నాకు నవ్వొస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో పుట్టిన దగ్గర నుండి ఇప్పటి వరకు ఎక్కడ కూడా గెలవలేదు. ఆ గెలిచిన ఒకటి కూడా కాంగ్రెస్ వాసనలతో గెలిచారు. 2014 లో గెలిచిన జలగం వెంకట్రావు, 2018 లో పువ్వాడ అజయ్ కూడా కాంగ్రెస్ వాసన తోనే గెలిచారని అన్నారు. పొంగులేటి ఎంపీ గా గెలిచింది కూడా కాంగ్రెస్ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు వలనే అని స్పష్టం చేశారు. పొంగులేటి వలన తెరాస లాభపడింది కానీ పొంగులేటి కి వారి వలన లాభం జరగలేదన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఏమి చేయాలో కాంగ్రెస్ కి పూర్తి అవగాహన ఉన్నదని స్పష్టం చేశారు. నాడు సాయుధ పోరాటం చేసిన దానిలో గానీ, నీళ్ళ కోసం, భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన వారిలో ఖమ్మం జిల్లా వారు ఉన్నారన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ ఇండ్లు ఇచ్చాం, రేషన్ కార్డులు ఇచ్చాం. .అందరికీ పింఛన్లు ఇచ్చామని తెలిపారు. కెసిఆర్ రాక ముందే అందరికీ రేషన్ బియ్యం సరుకులతో సహా ఇచ్చాం...అని గట్టిగ గ్రామాల్లో చెప్పండని పిలుపునిచ్చారు. కళ్యాణ లక్ష్మి కంటే ముందే నేను స్పీకర్ గా బంగారు తల్లి అని చట్టం చేశామని, రూ.2 లక్షల బంగారు



తల్లి పథకంకు రూ.1లక్ష తగ్గించి కళ్యాణ లక్ష్మి ఇస్తున్నాడని ఆరోపంచారు. ఏ పతకం గొప్పదో గ్రామంలో చెప్పండి, మళ్ళీ కాంగ్రెస్ వస్తుంది బంగారు తల్లి పథకానికి తిరిగి ఇస్తామని హామినిచ్చారు. గతంలో ఇంట్లో ఎందరు వృద్ధులు ఉన్న వారందరికీ ఇచ్చాం ఇప్పుడు ఒక్కరికే ఇస్తున్నారని, మళ్ళీ కాంగ్రెస్ వస్తుంది ...ఇంట్లో వృద్ధులు ఇద్దరు ఉంటే ఇద్దరికీ ఇస్తాం అని గ్రామాల్లో గట్టిగా చెప్పండని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ రైతులకు ఉన్న రుణాలు మొత్తం ఒకేసారి చేశాం.. కానీ కెసిఆర్ ఇప్పుడు ఇస్తా అన్న రుణమాఫీ ఎక్కడ? మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కచ్చితంగా 2 లక్షల రైతు రుణమాఫీ ఒకేసారి చేస్తామన్నారు. కెసిఆర్ ఇస్తా అన్న రెండు పడకల ఇండ్లు ఎక్కడ ఆయన ఇస్తా అన్న ఇండ్లు ఇవ్వకపోగ హౌసింగ్ బోర్డు ని ఎత్తేశాడని తెలిపారు. ప్రస్తుతం ముదిగొండ మండలం ఉన్న ప్రతి కాలనీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందేనని, అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరి ఇండ్లు కట్టుకోడానికి ఇండ్ల స్థలం ఇండ్లు కట్టుకోడానికి 5 లక్షలు ఇస్తాం ఎస్సీ, ఎస్టీ లకు 6 లక్షలు ఇస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టించారాని, ఆ నిధులు ఎక్కడ అని నేను గట్టిగా అడిగితే దళిత బంధు ఇస్తానున్నం అని చెపుతున్నారని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క దళిత కుటుంభానికి 12 లక్షల దళిత బంధు పథకం అమలు చేస్తాం...దానికిస సీడబ్ల్యూసీ లో అమలు ఎలా చేస్తాం అని ప్రకటిస్తామని తెలిపారు. అనేక సమస్యలు ఉన్నాయని, ప్రతి గ్రామం తిరిగాను సమస్యలు విన్నా, చూశా ఆ సమస్యలు తీర్చడానికి మేనిఫెస్టో లో కచ్చితంగా హామీలు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు అనేక వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ లు ఇచ్చాం... కానీ నేడు అవి అన్ని అపేసి రైతు బందు ఇస్తున్నాం అంటున్నాడని ఆరోపించారు. కానీ మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సబ్సిడీ లో వ్యవసాయ పనిముట్లు ఇస్తూ,రైతు బందు ఇస్తామని చెబుతుండటం హస్యాస్పదమని అన్నారు. బీసీ సబ్ ప్లాన్ కూడా తెస్తాం... గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములు గుంజుకుంటే తిరిగి రైతులకు ఇస్తామని హామినిచ్చారు.

## ఐక్యంగా కదులుదాం.. కాంగ్రెస్ గెలిపిద్దాం: పొంగులేటి

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాతవారు, కొత్తవారు అందరు ఐక్యంగా ఉంటూ కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీని పదికి పది స్థానాలు గెలిచే విధంగా క్రుషి చేద్దామని ఎన్నికల ప్రచార కమిటీ వైస్ చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా మారిపోవాలని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నీడనిచ్చి, పదవినిస్తే కొందరు ఆ పార్టీ గొడుగు కింద గెలిచి ఇప్పుడు ఆ పార్టీ ఏం చేస్తుందని అడుగుతుంటే వినే ప్రజలకు సిగ్గుగా అనిపిస్తుందన్నారు. నాయకులం మేమంతా కలిసే ఉన్నామని, మీరు కూడా గ్రామాల్లో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## భట్టి విక్రమార్క విజయం దేవుడిచ్చిన వరం

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తను ఓటమి ఎరగని ధీరుడని, ఎమ్మెల్సీ నుంచి హ్యాట్రిక్ ఎమ్మెల్యే వరకు తను ఎప్పుడు కూడా ఓటమి చేయలేదని, ప్రస్తుతం నాల్గొవసారి పోటీ చేయబోతున్న భట్టి విక్రమార్కకు విజయం తథ్యమన్నారు. భట్టి విక్రమార్క ఎప్పుడు ఎన్నికల ప్రచారం యడవల్లి గ్రామం నుంచి మొదలు పెడతారు...వరుసగా మూడుసార్లు మధిర శాసనసభ్యుడిగా భట్టి ఎన్నికయ్యారు...నాలుగవ సారి కూడా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. తన శక్తి వంచన లేకుండా పార్టీ అధికారంలోకి రావడానికి భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేశారని, ఈనాడు భట్టి విక్రమార్క చేసిన పాదయాత్ర ను అఖిల భారత కాంగ్రెస్ పార్టీ గుర్తించిందన్నారు. మనందరి కోసం కష్టపడుతున్న భట్టికి అందరం అండదండలు అందించాలని పిలుపునిచ్చారు. భట్టి రాష్ట్రం అంతా తిరిగి కాంగ్రెస్ పార్టీని బలపరుస్తున్నారు,కాబట్టి మనందరం రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో 50 వేల పైగా మెజారిటీ తో భట్టి విక్రమార్కని గెలిపించాలని కోరారు.



# వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది



(మొదటిపేజీ తరువాయి..)

ఐటీసీ సహకారంతో బాధితులకు రూ. కోటితో స్టీల్ సామన్లు, పరుపులు ఇచ్చినట్లు ఆయన అన్నారు. గృహ అవసరాల కోసం వస్తువులు పంపిణి చేస్తున్నామన్నారు. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రూ. కోటి, తన కోడలు అపర్ణ తాత కంపెనీ నుండి రూ. 50 లక్షలు మొత్తం రూ.1.50 కోట్లు ముంపు బాధితుల సహాయార్థం కలెక్టర్ ఖాతాలో జమచేసినట్లు ఆయన తెలిపారు. అట్టి మొత్తాన్ని బాధితులందరికి సమానంగా పంపిణి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎంపి బండి పార్థసారథి రెడ్డికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్నేరు వరద ముంపు కుటుంబాలు 1,718 గృహాలకు ఒక్కో కుటుంబానికి దాదాపు 15వేలు అందజేసినట్లు ఆయన అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వరదలు వస్తే వారికి ప్రభుత్వం రూ.10వేలు పంపిణి చేయగా, జిల్లాలో మున్నేరు బాధితులకు రూ.15 వేలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మునుపెన్నడూ చూడని వరదలు మనం చూశామని, రాత్రికి రాత్రి వరద తీవ్రత ప్రమాద స్థాయికి చేరుకుందని మంత్రి అన్నారు. అపప్పటికప్పుడు మన వద్ద సరైన సామగ్రి కూడా లేదని, మత్స్యకారుల నుండి బోట్స్ తెప్పించి, సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఒక్క ప్రాణ నష్టం జరగలేదని, వరద ముంపులో చిక్కుకున్న వారికి బొట్ల ద్వారా కాపాడాలని కష్టపడినా ఫలితం లేకపోవడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి హుటాహుటిన ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని ఖమ్మంకు తీసుకొచ్చి నిర్విరామంగా కృషి చేసి అర్థరాత్రి 3 గంటల వరకు శ్రమించి ప్రతి ఒక్కరినీ కాపాడడం జరిగిందని ఆయన తెలిపారు. ముంపు బాధిత కుటుంబాలకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులు పంపిణి చేశామన్నారు. కేవలం సహాయం చేసి చేతులు దులుపుకోలేదని, ఇంకా ఏదైనా చెయ్యాలి అని ప్రతిదీ చేస్తూ వస్తున్నామన్నారు. ఇప్పుడు నగదు కూడా ఇస్తున్నట్లు మంత్రి అన్నారు. వరదల్లో మీరు ఏం కోల్పోయారో అవి నిర్భయంగా కొనుక్కోవాలని, అది మీ ఇష్టమని ఆయన తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోని ముంపు బాధితులకు ఇక ఇబ్బందులు రావని, మున్నేరుకు ఇరువైపులా ఆర్సీసి రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ. 690 కోట్లతో



నిర్మించనున్న పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయని, అతి త్వరలో ఆయా పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. దీనితో పాటు వర్షపు నీరు కు ప్రత్యేక పైప్ లైన్, మురుగు నీరు కోసం ప్రత్యేక లైన్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచిగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. మున్నేరు పై బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి పక్కనే మారో నూతన బ్రిడ్జిని రూ.180 కోట్లతో నిర్మిస్తామన్నారు. మొన్నటి వరకు బిక్కు బిక్కుమంటూ నివాసం ఉన్న మున్నేరు పరివాహక ప్రాంతం ప్రజలు రానున్న రోజుల్లో మున్నేరు ను పర్యాటక ప్రాంతంలా గర్వపడేలా చేస్తానని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, గత 20 - 30 సంవత్సరాలుగా ఇంతటి వరదలు చూడలేదన్నారు. ఏమాత్రం ప్రాణ నష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రవాణా శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని రాజమండ్రి నుండి తెప్పించి, పసిపిల్లతో సహా 7 గురిని కాపాడమన్నారు. ఐటీసీ సహకారంతో కోటి రూపాయల విలువైన ఇంటి వస్తువులు బాధిత ప్రతి ఇంటికి అందించామన్నారు. ఏదో విధంగా నిధులు తెస్తానని మాటిచ్చిన మంత్రి, హెటిరో డ్రగ్స్ అధినేత రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి తో మాట్లాడి కోటి రూపాయలు, మంత్రి కోడలు వారి నాన్న, తాత కంపెనీల నుండి రూ. 50 లక్షల రూపాయలు సామాజిక బాధ్యతగా విరాళంగా అందించగా, బాధిత కుటుంబాలన్నింటికి సమానంగా రూ. 8,440 ల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ. 15 వేల రూపాయల సహాయం అందినట్లు ఆయన తెలిపారు. ఎవరూ అడగకుండానే, మంత్రి స్వయంగా ఆలోచించి సహాయక చర్యలు చేపట్టారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమ అనంతరం మంత్రి, విద్యా శాఖ సమగ్ర శిక్ష అభియాన్, అలిమ్ కో ల అధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కల పిల్లలకు ఉచితంగా పరికరాల పంపిణి చేశారు. మత్స్యశాఖ అధ్వర్యంలో రూ.8 లక్షలతో కొనుగోలు చేసిన రెండు బోట్ లను మంత్రి చేతుల మీదగా శాఖకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, కార్పొరేటర్ లు గోవిందమ్మ, మాటేటి లక్ష్మీనాగేశ్వరరావు, నాయకులు ఆర్జేసి కృష్ణ, తోట రామారావు, పగడాల నాగరాజు, రుద్రగాని ఉపేందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ, మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 17న జరిగే విజయభేరి సభను విజయవంతం చేయండి



### ఖమ్మం జిల్లా నుంచి భారీగా జనం తరలిరావాలి
### జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సెప్టెంబర్ 17న శ్రీమతి సోనియా గాంధీ తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణములో జరిగే విజయ భేరి సభను విజయవంతం చేయాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జిల్లా లోని బ్లాక్ /మండల /పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 17వ తారీఖున సోనియా గాంధీ పాల్గొనే తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే విజయ భేరి సభను విజయవంతం చేయాలని బ్లాక్,మండల,పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బూత్ స్థాయి నుండి అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని దిశా నిర్దేశం చేసినారు. మన కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత చేయబోయే కార్యక్రమాలను ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులకు ప్రశంసా పత్రాలను అందచేసినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ సభ్యులు మహ్మద్ జావేద్,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చాకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గ సభ్యులు వడ్డే నారాయణరావు,వైరా నియోజకవర్గ పీసీసీ సభ్యులు,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాందాస్ నాయక్,జిల్లా ఐఎన్టీయుసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేగినాటి ఉదయ్ కుమార్,జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా మైనారిటి సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజడ్ల సతీష్,దగ్గుల రఘుపతిరెడ్డి, గోళ్ళ అప్పారావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,మట్టే గురవయ్య, భూక్యా బాలాజీ, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, అంబటి వెంకటేశ్వరరావు, శీలం వెంకటనర్సిరెడ్డి, తలారి చంద్రప్రకాష్, స్వర్ణ నరేందర్, మాలోత్ మంగీలాల్, శివా వేణు, కాపా సుధాకర్,పెద్దబోయిన దుర్గాప్రసాద్, గింజల నర్సిరెడ్డి,వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు తదితర నాయకులు పాల్గొన్నారు.



# బోగస్ ఓట్లకు కేరాఫ్ పువ్వాడ

- ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు
- కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు
- 42వ డివిజన్, రాంక్యా తండాలో గడప గడపకు కాంగ్రెస్

(ఖమ్మం-విజయం న్యూస్):

బోగస్ ఓట్లకు కేరాఫ్ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని 42వ డివిజన్ లో, రఘునాథపాలెం మండలం రాంక్యా తండాలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం సోమవారం జరిగింది. గడపకు గడపకు మువ్వా తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు దొంగ ఓట్లతోనే పువ్వాడ ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. మూడవ సారి అదేవిధంగా గెలవాలని చూస్తున్న పువ్వాడ గెలుపును ఖచ్చితంగా అడ్డుకుంటామన్నారు. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలకు పువ్వాడ అజయ్ కుమార్ దొంగ ఓట్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నేడో రేపో ఓటర్ల సమగ్ర జాబితా రానుందని వాటి వివరాలు పూర్తిగా పరిశీలిస్తామని అయినప్పటికీ పువ్వాడకు చెందిన దొంగ ఓట్లు ఉన్నట్లు ఆ జాబితాలో తేలితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మలీదు జగన్, ఎం.డీ. ముస్తాఫా, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, దుంపల రవి కుమార్, బోడా శ్రావణ్ కుమార్, చింతమళ్ల గురుమూర్తి, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, నరసింహారావు, కాంపాటి వెంకన్న, రాము తదితరులు ఉన్నారు.

# శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన తమ్మినేని వీరభద్రం

## సద్వినియోగం చేసుకోవాలని వినతి

**ఖమ్మం, సెప్టెంబర్ 11(విజయంన్యూస్):**

బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బివికె) ఆధ్వర్యంలో ఖమ్మం సుందరయ్య భవనంలో "వాసిరెడ్డి శేషయ్య, మంగమ్మ మెమోరియల్" వారి సౌజన్యంతో "కంప్యూటర్ శిక్షణా కేంద్రం" ప్రారంభించడం జరిగింది. స్కూలు విద్యను అభ్యసించే పిల్లలకు చిన్నతనంలోనే కంప్యూటర్ శిక్షణలో మెళకువలు నేర్పించేందుకు మరియు వారి భవిష్యత్ చదువులలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ఉద్దేశించి ప్రారంభించిన ఈ కేంద్రాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి,బివికె చైర్మన్ తమ్మినేని వీరభద్రం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. బివికె జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అనేక సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, గతంలో కోవిడ్ 2 వేవ్‌ల సందర్భంగా రోగులకు ఐసొలేషన్ సెంటర్ నిర్వహించడం, రోగులకు, కుటుంబ సభ్యులకు ఉచిత భోజనాలు అందించటం, విద్యార్థుల



సౌకర్యార్థం లైబ్రరీ నడపటం మరియు ప్రతి నెల ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతోందని అన్నారు. సేవా కార్యక్రమాల కొనసాగింపులో భాగంగానే ఈ శిక్షణా కేంద్రం కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. బివికె ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ముఖ్యంగా ఈ కంప్యూటర్ శిక్షణా కేంద్రానికే కాకుండా ఇతర అన్ని కార్యక్రమాలకు సహకరిస్తున్న వాసిరెడ్డి దయానంద్ కి, వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కేంద్రాన్ని వినియోగించుకోవల్సిందిగా ఆయన విద్యార్థులను కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం, బివికె సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ శిక్షణా కేంద్రాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా బివికె నిర్వహించే అన్ని కార్యక్రమాలకు సహకారిస్తున్న ప్రతి ఒక్కరికి ముఖ్యంగా వాసిరెడ్డి దయానంద్ కి, వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్‌లో నిర్వహించబోయే అన్ని కార్యక్రమాలకు కూడా ఇదే సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మరొక ముఖ్య అతిథి, ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు మాట్లాడుతూ కంప్యూటర్ విజ్ఞానాన్ని పిల్లలకు అందించడానికి బివికె చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.

**నిశాంత్ ఇంజం-వాసిరెడ్డి**



**దయానంద్‌కు సత్కారం:**

అమెరికాలో స్థిరపడిన నిశాంత్ ఇంజం ను, బివికె కార్యక్రమాలకు సహకరిస్తున్న వాసిరెడ్డి దయానంద్ గారిని శాలువా కప్పి సత్కరించటం జరిగింది. ముఖ్యంగా నిశాంత్ ఇంజం "ద బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌పీరియన్స్" అనే ఒక 11 షార్ట్ స్టోరీస్ పుస్తకం ద్వారా భారత సంతతి ప్రజలు అమెరికా సమాజంలో ఇమిడే క్రమంలో వారు ఎదుర్కొనే ఇబ్బందులు, కోల్పోయే ఐడెంటిటీ, కుటుంబ విలువలు, ప్రేమ మొదలగు వాటి గురించి ఎంతో హృద్యంగా మనసుకు హత్తుకొనేలాగా వ్రాసి ఎంతోమంది హృదయాలను జయించాడని, ఇది అద్భుతమని హాజరైన అతిథులందరూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం సుబ్బారావు, బండి రమేష్, వై విక్రమ్, బండి పద్మ, నందిపాటి మనోహర్, ఎర్ర శ్రీనివాసరావు, జబ్బార్, ఆర్.ప్రకాష్, నవీన్ రెడ్డి, యస్.కె.బషీరుద్దీన్, బోడపట్ల సుదర్శన్, మీరా, కళ్యాణం నాగేశ్వరరావు, పగడాల నాగేశ్వరరావు, చింత కోండల్ రావు, బి వి కె బాధ్యులు శివన్నారాయణ ఎస్.కె.అఫ్జల్, నన్నక గోవిందరావు, తుమ్మల వెంకట్రావు, వాసిరెడ్డి వీరభద్రం, నెల్లూరి వీరబాబు, ఆల్ పెన్షనర్స్ ఈ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ బాధ్యులు, బివికె విద్యార్థులు పాల్గొన్నారు.

# అడుగడుగున మదన్ లాల్ కు స్వాగతం పలికి నుదుట తిలకం దిద్దిన మహిళలు

**జనసంద్రంగా మారిన సిరిపురం**

**గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మదన్ లాల్**

**పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిక**



**(వైరా-విజయం న్యూస్)**

వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ సోమవారం వైరా మండలం సిరిపురం(కేజీ) గ్రామాల్లో పర్యటించారు. సిరిపురం గ్రామానికి వచ్చిన భానోత్ మదన్ లాల్ కు గ్రామ సమీపంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. అనంతరం గ్రామంలోని ఆలయంలో మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరిపురం గ్రామం లో అంబేద్కర్ విగ్రహం కి పూల మా ల వేసి నివాళి అర్పించారు, .ఈ సందర్భంగా బీఆర్ యస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన ఇంటింట ప్రచార కార్యక్రమంలో బానోతు మదన్ లాల్ కు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చి నుదుట తిలకం దిద్దినారు. ఇంటింట ప్రచారంలో భాగంగా బానోతు మదన్ లాల్ కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆప్యాయతగా మందలిస్తూ అభివృద్ధి సంక్షేమం కేసీఆర్ తోనే సాధ్యమంటూ తెలిపారు. అనంతరం స్థానిక సెంటర్లో పలు పార్టీలకు చెందిన పలు కుటుంబాలు బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు .మదన్ లాల్ వారికి కండకప్పి పార్టీలోకి ఆహ్వానించారు .అనంతరం భానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి నేనున్నానని భరోసా ఇచ్చి అభివృద్ధిని అడుగడుగున అన్ని గ్రామాలకు అందించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దళిత బంధు పథకంతో వెలుగులు నింపారని, నిరంతరం ఉచితంగా 24 గంటల కరెంటు అందిస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయ రంగం ఒక పండగని చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.. కల్యాణ లక్ష్మి పథకాలతో ఆడపిల్లల పెళ్ళికి అండగా ఉన్నారని ప్రతి సంక్షేమం ప్రతి ఇంటికి చేరడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ రాష్ట్ర ప్రజలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారని మీ చల్లని దీవెనలు ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఉండాలని కారు గుర్తు కు ఓటు వేసే నన్ను గెలిపించాలి అని మదన్ లాల్ కోరేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,మద్దేల రవి, మోరంపూడి బాబు రావు,కట్టా క్రిష్ణార్జునరావు, కొమ్మినేని శ్రీనివాస్ రావు, మాదినేని ప్రసాద్,వనమా విశ్వేశ్వరావు, కొత్తా వెంకటేశ్వరరావు, మొరంపుడి ప్రసాద్, పెరుమళ్ళ క్రిష్ణా మూర్తి, చింతనిప్పు కారుణకర్ రావు, డాక్టర్ కోటయ్య, గుంటు పల్లి ముఖేష్, సాదం రామారావు, మట్టి భద్రయ్య,, దోంతేబోయన వెంకటేశ్వర్లు, మేడూరి రామారావు, మేదరమెట్ల రాము, శెట్టిపల్లి శ్రీనివాస్ రావు, అయనల కనక రత్నం, అయోధ్య, వాగ్దాని వీరభద్రం, దేవ రాజు, పెరుగు ప్రసాద్, ముత్తమల విజయ రాజు, సూర్యదేవర శ్రీధర్, తడికమల్ల నాగేశ్వరరావు, నారపొగు కిరణ్, గోరంట్ల చందు, అకుల రాజు, రమకృష్ణ, అదురి ప్రేమ్ కుమార్, పుప్పల అనంతరమయ్య, దోంతేబోయన గోపి, రంగ సత్యనారాయణ, వల్లేపు రాము,బోస్,బత్తుల వెంకటేష్, మారికంటి శివ, ఏదునూరి శ్రీనివాస్ రావు, వేల్పుల నారాయణ,మొండెం క్రిష్ణం రాజు, అప్పం సురేష్,ముల దుర్గా, పరు పల్లి నాగం, తాన్నీరు నాగేశ్వరరావు, వీరబాబు యదవ్, వజినేపల్లి చక్రవర్తి, వాగదని శ్రీనివాస్ రావు, యంద్రతి గోపాలరావు, సత్యనందం ,పణితి నాగర్జున, నల్లగొండ నాని, మడుపల్లి క్రిష్ణా తదితరులు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 17 విజయభేరి సభను జయప్రదం చేయండి

## పీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్

**(సత్తుపల్లి-విజయంన్యూస్)**

సెప్టెంబర్ 17వ తేదీన సాయంత్రం 4 గంటలకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సోమవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్.ఈ సభలో సోనియా గాంధీ తెలంగాణ ప్రజలకు ఐదు గ్యారంటీ పథకాలను హామీ పత్రం రూపంలో ప్రకటించినట్లు మానవతారాయ్ తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరయ్యే బహిరంగ సభకు టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కదులుతున్నట్లు మానవతారాయ్ వెల్లడించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 289 బూతుల నుంచి కాంగ్రెస్ శ్రేణులను తరలిస్తున్నట్లు మానవతారాయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావి నాగేశ్వరరావు, దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,ఐ కృష్ణ, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మేడ విజయ్ బాబు, పజల్ రెహమాన్ బాబా, పసల ఏడుకొండలు,గంద్ర జగన్మోహన్ రెడ్డి, నీలపాల రామారావు,వెల్లంపల్లి ఏడుకొండలు, కొమ్మేపల్లి యాకూబ్, కొమ్మేపల్లి గుర్రాల దేవ ప్రియుడు, నందికోలా మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

## గ్రీవెన్స్ డే అర్థీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

**ఖమ్మం సెప్టెంబరు,11(విజయం న్యూస్):**

అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో "గ్రీవెన్స్ డే"లో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వైరా మండలం కొండవనమాల గ్రామంకు చెందిన దుంపల నిరోష, తనకు 14 సంవత్సరముల నుండి ఫిడ్స్ రావడం పనికి వెల్లిన చోట పడిపోవడం జరుగుతున్నదని, తాను సదరం క్యాంపుకు వెల్లడం జరిగినదని, సర్టిఫికే జారీచేయబడలేదని సమర్పించిన దరఖాస్తును, తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామంకు చెందిన బోడ వెంకటేశ్ తన చిన్నతనంలోనే తల్లిదండ్రు చనిపోయినారని, మతిస్థిమితం లేకుండా జీవితం గడుపుచున్నానని, సదరం క్యాంపులో వందశాతం వైకల్యంతో సదరం సర్టిఫికేట్ ఇవ్వడం జరిగినదని, అట్టి సర్టిఫికేట్ రెన్యువల్ నిమిత్తం మీసేవా సెంటర్‌కు వెలితే రిజెక్టు అవుతున్నదని అట్టి సర్టిఫికేట్‌ను రెన్యువల్ చేయించి పింఛను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తులను జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ భూనిర్వాసితులు తాము సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు



నిమిత్తం సర్వేనెం.548/142, 548/95 కోల్పోయి ఉన్నామని అట్టి భూమికి సంబంధించి ల్యాండ్ లూసర్ సర్టిఫికేట్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆదేశించారు. మధిర మండలం మాటూరు గ్రామంకు చెందిన ఉమాసరస్వతి మాటూరు గ్రామం రెవెన్యూ సర్వేనెం. 35/ఆ/అలో 0.60 సెంట్లు భూమిని పెద్దనాన్న గారి వద్ద 2015 సంవత్సరంలో క్రయం పొందినానని, అట్టి భూమి ధరణిలో మిస్ అయినదని అట్టి భూమిని ధరణిలో చేర్చి పాసు పుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును, దానబోయిన చలపతిరావు తనకు మాటూరు రెవెన్యూ సర్వేనెం.35/ఆ/ఆలో 0.571/2 సెంట్లను తన అన్నగారి వద్ద నుండి క్రయం పొందినానని, అట్టి భూమిని ధరణిలో ఆన్‌లైన్ చేసి నెంబర్ ఎక్కించగలరని సమర్పించిన దరకాస్తును కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంకు చెందిన యస్.సైదులు తాను తుమ్మలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెం.0.1875 ఎకరం పై గల భూమిని దేరంగుల నాగేంద్ర వద్ద కొనుగోలు చేయడం జరిగినదని అట్టి భూమిని సాధాబైనామాలో రిజిస్ట్రేషన్ పాసుపుస్తకంకు అప్లై చేయడం జరిగిదని, 13%--%మి ఫాం వచ్చినదని, దానికి సంబంధించిన పాసుపుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కలెక్టరేట్ ధరణి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఏన్కూరు మండలం రాజలింగాల గ్రామంకు చెందిన బండి యాదగిరి తనకు ఫించను మంజూరు అయినదని అట్టి ఫించను తన ఖాతాలో జమ కాలేదని తాను అనారోగ్యంతో బాదపడుచున్నానని పింఛను ఇప్పించి ఆదుకోగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిపిఎంను, మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టరు డి.మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అందుబాటులోకి రానున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్

## ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు నిర్మిస్తున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ త్వరలో అందుబాటులోకి రానున్నదని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ పనులను పోలీస్ కమిషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలకు సంబంధించిన చిత్రాలు, ఆట స్థలంతో పాటు ద్విచక్ర వాహనం ఎలా నడపాలో వివరించేందుకు సిమిలేటర్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా



సౌకర్యాలు ఉండే విధంగా నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న వారికి రోడ్డు ప్రమాదాల వీడియోలు ప్రదర్శించి అవగాహన పెంపొందించే విధంగా కౌన్సిలింగ్ సెంటర్‌ను, సెమినార్ హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలతో సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సెంటర్ ద్వారా ప్రజలకు అవగాహనతో పాటు మెరుగైన సేవలందించి రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, సీఐ అశోక్, ట్రాఫిక్ ఏఎస్సై నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వినతులు స్వీకరించిన పోలీస్ కమీషనర్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఫిర్యాదులను విచారణ జరిపి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమస్యను పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి మొత్తం 25 ఫిర్యాదుదారులు వచ్చి ఫిర్యాదు చేశారు. వాటన్నింటిపై సత్వరమే చట్ట ప్రకారం విచారణ చేసి సమస్య త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను సీపీ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో ఎక్కువగా వరకట్న వేధింపు కేసులు, కుటుంబ తగాదాలు, భూమి వివాదాలపై ఫిర్యాదులు అందాయి. వీటిని చట్టపరిధిలో పరిష్కారానికి సంబంధిత అధికారులకు సీపీ ఆదేశించారు.



# చివరకు ధర్మమే గెలుస్తుంది తోట

**ఏన్కూరు. సెప్టెంబర్ 11( విజయం న్యూస్)**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని రాజకీయంగా ఎదుర్కోలేక, ఏదో రకంగా అణగదొక్కాలని భావించి తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టారని ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరకు ధర్మమే గెలుస్తుందని కమ్మ సంఘం చైర్మన్ తోట రాధాకృష్ణ అన్నారు. చంద్ర బాబు నాయుడి అక్రమ అరెస్టును ఏన్కూరు కమ్మ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠంచెబుతారని అన్నారు. ఏపీలో టీడీపీకి రోజురోజుకి పెరుగుతున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన చివరకు ధర్మమే గెలుస్తుందని తోట రాధాకృష్ణఅన్నారు. కమ్మ సంఘం కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ కార్యాలయంను ప్రారంభించిన మంత్రి ధన్యవాదాలు తెలిపిన ఇరిగేషన్

ఖమ్మం, సెప్టెంబర్ 11(విజయం న్యూస్):

ఖమ్మం జెడ్పీ కార్యాలయ ప్రాంగణంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం కార్యనిర్వహక ఇంజనీర్, విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ డివిజన్ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. పంచాయతీ రాజ్ శాఖ పునర్వ్యవస్థీకరణలో భాగంగా జిల్లాకు కార్యనిర్వాహక ఇంజనీర్, విజిలెన్స్ %�డ% క్వాలిటీ కంట్రోల్ డివిజన్ కార్యాలయం మంజూరు అయినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఇంచార్జ్ విజిలెన్స్ %�డ% క్వాలిటీ కంట్రోల్ ఈఈ శ్రీనివాస్ కి మంత్రి అభినందనలు తెలుపుతూ, శాలువాతో సన్మానించి, సీట్లో కూర్చోబెట్టారు. జిల్లాకు మెరుగైన సేవాలందించాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జెడ్పి సిఇఓ అప్పారావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ రాంచంద్ర మౌళి, ఈఈ కెవికె శ్రీనివాస్ రావు, డిఈ కోటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను పకడ్బందీగా చేయాలని సిపిఎం ధర్నా

**ఏన్కూరు, సెప్టెంబర్ 11 (విజయం న్యూస్)**

సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. గృహలక్ష్మి, దళిత బంధు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని, బి సి, మైనార్టీ బందును అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన పత్రాన్ని తహసిల్దార్ శేషగిరిరావుకు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల కార్యదర్శి దోతెబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలాజీ, సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, ఎంపీటీసీ భూక్య లక్ష్మ, నాయకులు బుచ్చాల వెంకటేశ్వర్లు, రావుల నరసింహారావు, నునావత్ నరసింహారావు, రోశయ్య, నాగయ్య తదితరులు